## వైరా సమస్యలను ముఖ్యమంత్రికి వివరించి నిధులు కోరిన ఎమ్మెల్యేరాందాస్ నాయక్



2 లో..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 11, జనవరి 2024




# కాంగ్రెస్ గాలికి ఎగిరిపోతున్న గులాబీ రేకులు






-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయకత్వం మాకొద్దు అంటున్న పార్టీ శ్రేణులు

- ప్రజాభిమానం చోరగొన్న నాయకుడు వెంకట్ గౌడ్ కే పార్టీ బాధ్యతలు అప్పగించాలి

**ఇల్లందు,సూర్య (మేజర్‌న్యూస్)-** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టడంతో టిఆర్ఎస్ పార్టీలోని ఒక్కొక్కరు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం పొందిన విషయం పాఠకులందరికీ తెలిసిందే. ఈ నేపద్యంలో అనేకమంది పార్టీ కార్యకర్తలు,నాయకులు, టీబీజీకేఎస్ కార్మికులు ఒకరోకరుగా కాంగ్రెస్, ఐఎన్ టి యుసి లోకి వలస వెళ్తున్నారు. అయితే ఓడిపోయిన ఎమ్మెల్యేలకే నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటన చేసిన దరమిల ఎన్నికల్లో హరిప్రియ కు టికెట్ ఇవ్వద్దని వ్యతిరేకవర్గం గగ్గోలు పెట్టినప్పటికీ పార్టీ అధిష్ఠానం పెడచెవిన పెట్టిన విషయం అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో మళ్లీ వారికే బాధ్యతలు అప్పగిస్తామని వార్తలు వస్తుండటంతో నియోజకవర్గంలోని ఐదు మండలాల కార్యకర్తల్లోనుండి వ్యతిరేకత ధ్వనులు వినిపిస్తున్నాయి.

## యువకులు సామాజిక స్పృహతో పని చేయాలి



2 లో..

## పట్టపగలు ఏదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

- పట్టించుకోని పోలీసు, రెవెన్యూ అధికారులు
- అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్పీకి ప్రజల విన్నతి



2 లో..

## ఆరు గ్యారంటీలకు పెద్దపీట



8 లో..

## బాధను దిగమింగి ధైర్యం చెప్పా..!



2 లో..

- నాతో పాటు నన్ను నమ్ముకున్న వారందరినీ గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది
- ఇందిరమ్మ రాజ్యంలో నిరుద్యోగ యువతకు భవిష్యత్తు
ఇ- రైట్ చాయిస్ ఆత్మీయ అభినందన సభలో మంత్రి శ్రీనివాసరెడ్డి
-ప్రసంగం మధ్యలో భావోద్వేగానికి గురైన పొంగులేటి
- పొంగులేటి రాజకీయ ప్రస్థానం పై లఘు చిత్ర ప్రదర్శన
-రూపకర్త మెండం కిరణ్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు

# కాంగ్రెస్ గాలికి ఎగిరిపోతున్న గులాబీ రేకులు

మాజీ ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరి సింగ్ నాయక్ వ్యవహార శైలి మూలంగానే నియోజకవర్గంలో పార్టీ మట్టి తుడుచుకొని పోయిందన్న వాదనలు ఒకవైపు వినిపిస్తుండగా మరోవైపు మళ్లీ వారికే బాధ్యతలు అప్పగించాలన్న పార్టీ నిర్ణయాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోవడం గమనార్హం. అయితే ఈసారి మాత్రం బాధ్యతలు అప్పగిస్తే పార్టీ నామరూపాలు లేకుండా పోతుందన్న భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలకు ముందు రోజు పోలింగ్ బూత్ లో కనీసం ఏజెంట్లను కూడా ఏర్పాటు చేయకుండా హరి సింగ్ నాయక్ కావాలని తప్పించు తిరిగాడని, తనకున్న నటనా చాతుర్యంతో పార్టీ కార్యకర్తలను నాయకులకు వంగి వంగి దండాలు పట్టి పార్టీని భ్రష్టు పట్టించారాన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-ఓటమిని ముందే ఊహించి డబ్బు వెనకేసుకున్నాడా..??**

ఇదిలా ఉండగా ఎన్నికలకు వారం రోజుల ముందే హరిప్రియ గెలవదని ఊహించుకొని పార్టీ నుండి వచ్చిన కోట్లాది రూపాయలను వెనకేసుకున్నాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఎమ్మెల్యేగా గెలిచినా ఐదేళ్లలో ఇన్ని కోట్లు సంపాదించలేమన్న దురాలోచనతో ఇంతటి ఘాతకానికి పాల్పడినట్లు పలువురు అనుకుంటున్నారు. ఎన్నికల రోజు పోల్ మేనేజ్మెంట్ నిర్వహణకు రూ 2,3 లక్షలు ఖర్చు అయ్యేవని, కనీసం ఆ డబ్బు కూడా చేయకుండా మిగిల్చుకున్నాడన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఇదిలా ఉండగా పార్టీలో సీనియర్ నాయకులు హరిసింగ్ వ్యవహార శైలిపై అధిష్టాన వర్గానికి విన్నవించినప్పటికీ పట్టించుకోవడం మూలంగానే నేడు పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందని రాజకీయ పరిశీలకులుఅభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన కోటి 20 లక్షల మంది ఏమయ్యారన్న చర్చ కూడా ప్రజల్లో కొన సాగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ నియోజకవర్గంలో మాత్రం అభివృద్ధి పనులు నూటికి నూరు శాతం జరిగాయని, ప్రజలు ఎందుకు గమనించలేదు అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. సరైన పద్ధతిలో అభివృద్ధి పథకాలను ప్రజల చెంతకు తీసుకుపోలేక పోవడంతోనే ఓట్ల శాతం గణనీయంగా తగ్గిపోయిందన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

**-నియోజకవర్గాన్ని ఆదుకునే నాయకుడు ఎవరు..?**

ఒకవేళ ఇల్లందు నియోజకవర్గానికి ఇన్చార్జి మార్పు జరిగితే టిఆర్ఎస్ పార్టీ కొత్త నాయకుడు ఎవరన్నది కార్యకర్తల్లో చర్చనీయంగా ఉంది . ఐదు మండలాల్లో చరిష్మా గల నాయకుడు వస్తే పార్టీ పునర్ వైభవాన్ని సంతరించుకుంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే భర్త హరి సింగ్ నాయక్ ఒంటెద్దు పోకడలు, అనాలోచిత నిర్ణయాల మూలంగా పార్టీ గ్రాఫ్ పడిపోయిందని, తిరిగి మళ్ళీ గ్రాఫ్ పెరగాలంటే సమర్థవంతమైన నాయకుడిని నియమించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. నియోజకవర్గం లోని గార్ల, బయ్యారం, టేకులపల్లి, కామేపల్లి,ఇల్లందు మండల లో స్తంభించిపోయిన పార్టీ కార్యక్రమాలను పునర్ ప్రారంభించి పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో ముందుండాలని అధిష్టాన వర్గాన్ని పార్టీ శ్రేణులు కోరుతున్నారు. కాగా సార్వత్రిక ఎన్నికల అనంతరం జరిగిన సింగరేణి కార్మిక ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పూర్తిగా తుడుచుకుపోయిందని,కనీసం ప్రచారం చేయడానికయినా కార్యకర్తలు లేని దుస్థితి ని చూసి ప్రతిపక్షాలే ముక్కు మీద వేల వేసుకున్నాయని టీఆర్ఎస్ కార్యకర్తలు వాపోయారు. ఐదు మండలాల్లో చరిష్మాగల నాయకుడిని ఇన్చార్జిగా నియమిస్తే పార్టీ తిరిగి గుంజుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**-మడత వెంకట్ గౌడ్ కే బాధ్యతలు అప్పగిస్తారా..?**

కో... అంటే కోటి మందిని తన వెంట తీసుకు రాగలిగే సత్తా ఉన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ కు నియోజకవర్గ పార్టీ బాధ్యతలు అప్పగించవచ్చునని పలువురు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వెంకట్ గౌడ్ కు గట్టిపట్టు ఉంది. గత శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో తిరిగి పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కాబట్టి మడత వెంకట్ గౌడ్ శక్తి సామర్థ్యాలను అధిష్టాన వర్గం గుర్తించాలని పలువురు నాయకులు పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో హార్సింగ్ నాయక్ ఒంటెద్దు పోకడలు, అనాలోచిత నిర్ణయాలతో కార్యకర్తలు విస్మయం చెందినట్లు వారు పేర్కొంటున్నారు. పట్టణ, మండల, మున్సిపల్ కౌన్సిలర్లు కొందరు మడత కు పార్టీ పగ్గాలను అప్పగించాలని కోరుతున్నారు. 5 మండలాల్లోని కార్యకర్తలను, నాయకులను ఒక తాటిపైకి తెచ్చే మొనగాడు వెంకట్ గౌడ్ మాత్రమేనని అభిమానులు తెలియజేస్తున్నారు.

# బాధను దిగమింగి.... ధైర్యం చెప్పా...!







ఖమ్మం (సూర్య బ్యూరో)గత ఏడాది ఇదే సమయంలో గత ప్రభుత్వం నాతో పాటు నన్ను నమ్ముకున్న వాళ్ళను అనేక ఇబ్బందులకు, అవమానాలకు గురిచేసింది... ఆ సమయంలో నా అనుచరులందరికి నన్ను కలిసిన సమయంలో బాధను దిగమింగి....వారికి ధైర్యం చెప్పా... నా బాధను కూడా వ్యక్త పరిస్తే ఎక్కడ నా వాళ్ళు ఇబ్బంది పడతారోననే ఉద్దేశ్యంతో ఒంటరిగా కూర్చొని కన్నీళ్లు పెట్టుకున్నానంటు.... గతాన్ని గుర్తుచేసుకుని రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన వేడుక సభలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువత వివక్షతకు గురయ్యారని..నిరుద్యోగులు అందరూ కలసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. మా ప్రభుత్వం ఈ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. టీ ఎస్ పి ఎస్ సి ప్రక్షాళనకు మొదటి అడుగు పడిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల వారికి నాయ్యం జరుగుతుందని హామీ ఇచ్చారు.

**పొంగులేటి రాజకీయ ప్రస్థానం పై లఘు చిత్ర ప్రదర్శన**

రాజకీయాల్లోకి వచ్చింది మొదలు... మంత్రి వరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్థానాన్ని లఘుచిత్రం రూపంలో ప్రదర్శించారు. ఈ డాక్యుమెంటరీ రూపకర్త రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ను పొంగులేటితో పాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రైట్ చాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో గతేడాది నిర్వహించిన నిరుద్యోగుల సదస్సు నుంచే బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై తాను గళం వినిపించిన విషయాన్ని పొంగులేటి గుర్తు చేసుకున్నారు.

## వైరా సమస్యలను ముఖ్యమంత్రికి వివరించి నిధులు కోరిన ఎమ్మెల్యేరాందాస్ నాయక్

వైరాసూర్యమేజర్ న్యూస్:-వైరా ఎమ్మెల్యే మాలో త్ రాందాస్ నాయక్ జిల్లా ఎమ్మెల్యే లతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులను కలిసి వైరా సమస్యలను వివరించి వాటి పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.బుధవారం హైదరాబాద్ లో సచివాలయం (అంబేద్కర్ భవన్)లో ముఖ్యమంత్రి జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి,మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను కలిసి వైరా ప్రాజెక్ట్ కుడి , ఎడమ ల కాలువల గైడ్ వాల్స్, డిస్ట్రిబ్యూటర్లు రిపేరుకు ప్రత్యేకంగా 10 కోట్లు మంజూరు చేయాలని కోరారు. అంతే గాక వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు కల్పతరువు గా ఉన్నందున బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మార్చి సాగర్ జలాల తో నింపాలని ,తద్వారా ఆయకట్టు రైతులకు,మిషన్ భగీరథ ప్రాజెక్ట్ కు నీటి కొరత రాకుండా చూడాలని కోరారు. వైరా మునిసిపాలిటీ అభివృద్ధి కోసం , ఖమ్మం,మధిర రోడ్డు లో ఉన్న నీటి పారుదల శాఖ కు చెందిన స్థలం లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించు టకు సహాయ,సహకారాలు అందించాలని కోరారు. నియోజక వర్గంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మొత్తం నియోజక వర్గ సమస్యల పై సమగ్ర నివేదిక అందజేశారు. ప్రస్తుతం వైరా నియోజక వర్గానికి 10 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## యువకులు సామాజిక స్పృహతో పని చేయాలి

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఎస్పీని డివైఎఫ్ఐ ప్రతినిధి బృందం బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాసతో సన్మానించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ విద్యా, వైద్యం కోసం, మంచి ప్రవర్తన కోసం, సమాజ మార్పు కోసం యువకులు ఎలాంటి పాత్ర పోషించాలో అందుకు తగ్గ యువకుల్ని తయారు చేసే దానికోసం డివైఎఫ్ఐ ముఖ్యపాత్ర పోషించాలని, దేశ స్వాతంత్రం కోసం సమాజ మార్పు కోసం పాటుపడిన మహనీయుల్ని స్మరించుకుంటూ ముద్రించిన క్యాలెండర్ చాలా బాగుందని అభినందించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరభద్రం, నవీను, నాగకృష్ణ, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు

## పట్టపగలు ఏదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) - మండలం హేమచంద్రపురం, ఎదురుగడ్డ, కారుకొండ, అనిశెట్టిపల్లి, చాతకొండ గ్రామపంచాయతీల నుండి ట్రాక్టర్ యజమానులు కొంతమంది ముఠాగా ఏర్పడి ముర్రేడు వాగు నుండి ప్రతిరోజు రాత్రి పగలు అనే తేడా లేకుండా అక్రమ ఇసుక వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా కానీ పోలీస్ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. కొంతమంది కిందిస్థాయి సిబ్బందికి అక్రమ ఇసుక ట్రాక్టర్లు తారసపడినా కానీ వారు ఏమీ పట్టించుకోకుండా ఉండటం కోసమెరుపు ఇదంతా ఉన్నత అధికారులకు తెలిసి జరుగుతుందా తెలియకుండా జరుగుతుందా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అనధికారికంగా జరిగే ఈ ఇసుక తోలకాలతో లక్షణ రూపాయలు అర్జించడమే కాకుండా భారీ మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో కొన్ని ప్రాంతాల నుండి ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణా ఎలాంటి ఆటంకాలు లేకుండా జోరు గా సాగుతుంది . జిల్లా కేంద్రమైన కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ హేమచంద్రపురం ఎదురుగడ్డ పంచాయతీలు లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి రావడంతో స్మగ్లర్లు చెలరేగిపోతున్నారు. కొంతకాలంగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యం ఏంటి.? అక్రమ ఇసుక రవాణా ను చూసి చూడనట్టు వదిలేసినందుకు అధికారులకు భారీ మొత్తంలో నెలవారి నజరానా ముడుతున్నట్టు సమాచారం..? అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికార యంత్రాంగం ఏలాంటి చర్యలు చేపడతారో వేసి చూడాలి..?



# హక్కుల కోసం ఆదివాసీ జన చైతన్య యాత్ర

**-భారత రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ తెగల హక్కులు చట్టాలు అమలు చేయాలి**

**-జోడెన్ ఘాట్ లో జరిగే బహిరంగ సభ ను జయప్రదం చేయండి**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** -ఆదివాసి గిరిజనుల హక్కుల కోసం ఆదివాసి జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని, భారత రాజ్యాంగం కల్పించిన ఆదివాసి తెగల హక్కులు చట్టాలను ప్రభుత్వం అమలు చేయాలని, ఆదివాసి జన చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభ జోడెన్ ఘాట్ లో నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో ఆదివాసి ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆదివాసి 9 తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ జన చైతన్య యాత్ర మేడారం లో ప్రారంభం అయి గుండాల మండలం లో నేడు రావటం జరిగిందని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం రాజ్యాధికారం కోసం ఈ ఆదివాసీ జన చైతన్య యాత్ర చేపట్టి ఆదివాసీ సమాజంలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చి రాజ్యాధికారం వైపు మళ్లించి ఆదివాసీల కు స్వయం పాలన కల్పించే ఉద్యేశ్యం తోనే ఈ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసీల కు సమాన రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆదివాసీ జెండా ఎగురవేయడానికి ఆదివాసీలు తీవ్రంగా శ్రమించాలని కోరారు. ఆదివాసీ జన చైతన్య యాత్ర కొమరం భీమ్ పోరాటం చేసిన ఆదిలాబాద్ జిల్లా జోడెన్ ఘాట్ లో ముగుస్తుందనీ అన్నారు. ఈ ముగింపు బహిరంగ సభ కు ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నీ, తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి నీ, ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి,ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబు రావు నీ ఆహ్వానించి భారీ ఎత్తున బహిరంగ సభ జరుపుతామని తెలిపారు. ఈ సభ కు ఆదివాసీలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు, గుండాల మండల నాయకులు మోకాళ్ళ కన్నయ్య, ఆదివాసీ మహిళా శక్తిరాష్ట్ర నాయకులు వూకె సులోచన, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పోడియం నరేంద్ర కుమార్, వూకె సాగర్, చుంచు శ్రీనివాస్, కల్తి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే జారే సుడిగాలి పర్యటన



**-పలు కుటుంబాలను పరామర్శ..**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - మండలపరిధిలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. రాజాపురం గ్రామంలోని దివాణం బుజ్జయ్య బాబు అమ్మ దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కటారి తిరుపతిరావు దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మల్లెల రవి రాజా తాత తిరుపతయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు కురసం బాలకృష్ణ ఇటీవల ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదాన్ని గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎమ్మెల్యే పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల సత్తుపల్లిలో ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందిన నాగళ్ళ దుర్గాప్రసాద్ దశదినకర్మలో ఎమ్మెల్యే పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ పట్టాదారి, గ్రామ పెద్ద కాళ్ళురి రుక్నాధరావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మలో ఎమ్మెల్యే పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని మర్రిగూడెం పంచాయతీ బుచ్చన గూడెం గ్రామంలో జారే యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వాలీబాల్- ముగ్గుల పోటీల కరపత్రాలను సర్పంచ్ బోడా పద్మ ఇంటి వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, బాణోత్ బీముడు, వేముల రమణారావు, నేరెళ్ల లాలయ్య, దుబ్బాకుల రాము, షేక్ సుభాని, మరకాల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరావు, చల్ల పుల్లయ్య, ఇనపనూరి జమలయ్య, యాదాల వెంకటేశ్వర్లు, వనమా శ్రీనివాసరావు, భూక్యా చెన్నయ్య, పరాకుశం రాజా, మరిది వేణు, మర్సకట్ల లాలు, చల్లా గోపి, చీపు నవీన్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరం ను కలిసిన ఆవునూరి గణేష్



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) - ఏడుకొండల వెంకటేశ్వరుని దర్శించుకొని ఇల్లందుకు వచ్చిన శాసనసభ్యులు కోరం కనకయ్య ను పిఎస్ఆర్ ఉమ్మడి జిల్లా నాయకులు ఆవునూరి గణేష్ మర్యాదపూర్వకంగా కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో అధిక మెజార్టీతో గెలిపించినందున తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగిందని, తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి ఒక్కరిని తన కంటికి రెప్పలా చూసుకుంటానని అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ఆఉనూరు గణేష్ , బొజ్జ రాణి, పొడుగు రాంబాబు, కొండూరి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన ఎస్పి రోహిత్ రాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీవీపీఎస్ సభ్యులు



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిరుదురాజుల రోహిత్ రాజ్ ను మంగళవారం ఆయన కార్యాలయంలో తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టివిపిఎస్) సభ్యులు మర్యాదపూర్వక కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, విజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ కరోనా మొదటి, రెండు లాక్డౌన్లో కొత్తగూడెం ప్రజలకు వారు చేసిన సేవలు వెలకట్టలేనివని, ఫ్రెండ్లీ పోలీస్ అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అని రాబోయే రోజుల్లో వారి సేవలు జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల తో పాటు దివ్యాంగులకు అందడం సంతోషనీయమన్నారు. అనంతరం రోహిత్ రాజ్ దివ్యాంగులతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన టివిపిఎస్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని విధాలగా దివ్యాంగులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం టీవీపిఎస్ దివ్యాంగుల రక్షణకై ముద్రించిన పోస్టర్ను ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజేఏసీ జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు టీవీపీఎస్ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ కుమార్, శైలజ, రఫీ, చాంద్ పాషా, కరుణాకర్, యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల పంపిణి

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ ) - మండలపరిధిలోని నెల్లిపాక పంచాయితీ లో బుధవారం అయోధ్య నగరం నుండి వచ్చిన శ్రీ బాలరాముడి అక్షింతలను రామచంద్రాపురం ఎంపీటీసీ గాదె జయఅందజేశారు. ఈ పంపిణీలో నెల్లిపాక పంచాయితీ గ్రామ పెద్దలు వీరమాచినేని రాజశేఖర్, బిక్కసాని సత్యనారాయణ, గురిజాల బీమరాజు-రాజ్యలక్ష్మి, పగిల్ల సత్యవాణి, గాదె వెంకటేశ్వర్లు,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు

## -గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



**బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ పంచాయతీ స్థాయిలో సంక్రాంతి పండగ సందర్భంగా సర్పంచ్ భూక్య దివ్యశ్రీ అధ్యక్షతన ముగ్గుల పోటీలను నిర్వహించారు.సుమారు 40 నుండి 50 మంది వరకు మహిళలు ఈ ముగ్గులు పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని బంజర గ్రామవాసి బొబ్బల నారాయణరెడ్డి, ఆయన కుమారులు వెంకటేష్ రెడ్డి,వెంకటరామిరెడ్డి లు మొదటి బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్ ను ఇచ్చేందుకు ముందుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న బుర్గంపాడు ఎంపీడీవో వివేక్ రామ్, సర్పంచ్ దివ్యశ్రీ, ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, గెలుపొందిన పున్నమ్మకు అందజేసారు. రెండవ బహుమతి గెలుపొందిన పి .రమణ కు సర్పంచ్ దివ్యశ్రీ( దాత)మిక్సీ అందించారు. మూడో బహుమతి బోళ్ళ అనుష కి ప్రెజర్ కుక్కర్ ను ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి (దాత)చేతుల మీదుగా అందించారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జక్కిరెడ్డి మల్లారెడ్డి, హెూటల్ అనీఫ్ టిఫిన్ బాక్స్ లు అందించారు. ముగ్గుల పోటీలు ఉద్దేశించి ఎంపీడీవో వివేక్ రాం మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే జరిగిన పోటీలు జిల్లాస్థాయిలో గెలుపొందిన వారికి ఇచ్చిన అద్భుత బహుమతులను అందించడం గెలుపొందిన వారి అదృష్టం అన్నారు. అంతేకాకుండా పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా నిరుత్సాహం పడకుండా తగిన బహుమతి అందించడం అభినందనీయమన్నారు. సంక్రాంతి పండుగను పిల్లాపాపలతో సరదాగా ఆనందంతో గడుపుకోవాలంటూ ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో జడ్జిలుగా వ్యవహరించిన పాఠశాల మహిళ టీచర్లకి ప్రత్యేక బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమంలో మరిన్ని చేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివ్యశ్రీ గడిచిన ఐదేళ్ల సర్పంచి పాలనలో గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరు వెన్నుదన్నుగా ఉంటూ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ పంచాయతీకి మంచి గుర్తింపు వచ్చే విధంగా తోడ్పాటును అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన గ్రామ ప్రజల ఆశీస్సులు తమపై ఉంచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి భవాని, పంచాయతీ వార్డు సభ్యులు సెనగ మల్లేశ్వరారవు, గ్రామస్తులు కైపు సుబ్బరామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, శనగ రాంబాబు, పాల్గొన్నారు.

## సింగరేణి సి అండ్ ఎండీకి శుభాకాంక్షలు తెలిపిన దేవి ప్రసన్న



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన బలరాంని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ క్రమంలో సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థ బలరాం కృషితో ఇంకా భవిష్యత్తులో అభివృద్ధి చెందుతుందనే భరోసా తమకుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఏనుగుల అర్జున్ రావు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు అంతోటి పాల్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రావు, దివ్య, శ్రీలక్ష్మి, సుశీల, రాజు, కుమార్తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనం వెనుక రేడియో స్టిక్కరింగ్ తప్పనిసరి..

### -వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..

### - జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – వాహనదారులు తమ వాహనం వెనుక భాగం తప్పనిసరిగా రేడియో స్టిక్కరింగ్ చేయించుకోవాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.డి షాహిన ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల తగ్గించే ప్రయత్నంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం వాహనాలకు వెనకా ముందు రేడియో స్టిక్కరింగ్ చేయించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ప్రతి వాహనదారుడు సహకరించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ఫాలో అవ్వాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు రెన్యువల్లో ఉంచుకోవాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దని, లైసెన్స్ కు సంబంధించిన సమాచారం కొరకు పోలీస్ శాఖను సంప్రదిస్తే లైసెన్స్ ఇప్పిచ్చేందుకు సహకరిస్తామన్నారు. వాహనాలు మైనర్లు డ్రైవింగ్ చేస్తే యజమానులపై చర్యలు తీసుకుంటామని, మద్యం తాగి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, తదితరులు ఉన్నారు.



## పంచాయతీ రాజ్ నిధులు రాళ్లపాలు... ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ పాలు.

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ సంజీవ్ నగర్ లో రూ 5 లక్షల పంచాయతీరాజ్ నిధులతో సిసి రోడ్డు వేసి నాలుగు రోజులు అయినప్పటికీ మట్టి కుప్పలు కట్టకుండానీళ్లు పోయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడు. ఇదే విధంగా మరో నాలుగు రోజులు గడిస్తే ఆ రోడ్డు దేనికి పనికి రాకుండా అవుతుంది. దీంతో పంచాయతీ రాజ్ నిధులు రాళ్లపాలు,ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ పాలు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు. సిమెంట్ కంకర్ తో కట్టిన రహదారి వెంటనే క్యూరింగ్ చేయలేకపోతే నాలుగు కాలాల పాటు ఆ రహదారి ఎలా ఉంటుందో ఆ రహదారిలో కంకర తేలి దుబ్బదుబ్బ లేస్తే ప్రజలు ఎలా నడుస్తారో అధికారులకు కాంట్రాక్టర్ కే తెలియాలి. సిసి రోడ్డు నిర్మించిన మరుసటి రోజునుండే క్యూరింగ్ చేసేందుకు కాంట్రాక్టర్లు చర్యలు చేపడుతున్నాడా లేదా అని చూసే బాధ్యత పిఆర్ అధికారులు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సిసి రహదారిని క్యూరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టేందుకు కాంట్రాక్టర్ ను మందలించాలని పంచాయతీ రాజ్ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.



## అటవీ గ్రామం లో వైద్య శిబిరం

### -గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు డాక్టర్ దివ్య సూచనలు



చర్ల,సూర్య మేజర్ న్యూస్)-మండల పరిధిలోని సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కిస్టారంపాడు అటవీ గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ దివ్యనయన అధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో చిన్న పిల్లలకి వ్యాధి నిరోధక టీకాలు గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టికాహారము తీసుకోవాలని, ఎక్కువపాలు, పండ్లు, ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలు తీసుకోవాలని తెలిపారు . మొదటి ఆరునెలలు, నెలకొకసారి, ఏడు, ఎనిమిది నెలల్లో నెలకు రెండు సార్లు, తొమ్మిదోనెలలో వారానికొకసారి వైద్యపరీక్షలు అవసరమన్నారు. సొంతముగా మందులు వాడకూడదని,ఎక్సరేలు తీయించుకోవద్దని, ఎత్తు మడమల చెప్పులు వాడకూడదని తెలిపారు. మొదటి మూడునెలలు, చివరి నెలలో దూరప్రయాణాలు, చేయరాదని, ధనుర్వాతం బారినుండి రక్షణ కోసము టెటనస్ టాక్సాయిడ్ ఇంజక్షన్లు తీసుకోవాలని, రక్తస్రావము, ఉమ్మనీరు పోవడము, శిశువు కదలిక తగ్గినట్లు అనిపించినప్పుడు, కడుపు నొప్పి వచ్చినా డాక్టర్ని వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో డి.పి.ఎం.ఓ సత్య నారాయణ, ఎం.ఎల్.హెచ్.పి దీప్తి మౌనిక, హెల్త్ అసిస్టెంట్ లు సుబ్బారావు,శ్రీ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి. -ఎస్ఐ సురేష్

అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్) – రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు సూచనల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం అశ్వాపురం పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ముందు భాగం, ట్రక్కుల వెనుక బాగాన రేడియం స్టిక్కర్లు ను అంటించారు. ఈ సందర్భంగా అశ్వాపురం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ల యజమానులు డాక్టర్లకు వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడిపి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసుల తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



# "వాణి వివేకానంద" విద్యాలయంలో సంక్రాంతి సంబురాలు



వైరాసూర్యమేజర్ న్యూస్::- స్థానిక వాణి వివేకానంద విద్యాలయం వైరాలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులంతా కలిసి రకరకాల బొమ్మలతో 9 మెట్లు పై ఈ బొమ్మలను అలంకరించడం జరిగినది పిల్లలందరూ ఆనందం ఉత్సాహాలలో ఉపాధ్యాయిని లతోనే అందంగా బొమ్మలు కొలువులను తీర్చిదిద్దారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వాణి మాట్లాడుతూ బొమ్మల కొలు కొన్ని ప్రాంతాల్లో దసరాకి కొన్ని ప్రాంతాల్లో సంక్రాంతికి జరుపుకుంటారు బొమ్మల కొలువు ఎలా ఏర్పాటు చేపట్టటం భూపతి దైవజ నైవేద్యాలతో ప్రతిరోజు లలిత శాస్త్రం నామం లక్ష్మి అష్ట సత్రం చదివి పూజలు చేశారు ప్రతిరోజు సాయంత్రం పిల్లలందరినీ అలాగే పేరంటాలకి బంధువులకి పిలిచి పసుపు కుంకం తాంబూలం దర్శనమిస్తే తమ అనుగ్రహం కలుగుతుందని నమ్ముతారు అని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు వాణి జనార్ధన్ బేగం అలాగే పాఠశాల ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రయాణీకులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోండి

**- డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి**



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఊర్లకు వచ్చే ప్రయాణికులకు సరిపడా బస్సులు ఉన్నప్పటికీ, మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రయాణికుల తమ ప్రయాణాన్ని అందరూ ఒకే రోజు కాకుండా, ముందుగా ప్లాన్ చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సంక్రాంతికి దూర ప్రాంతాల నుండి వచ్చి,వెళ్ళే వారు ముందస్తుగా ఒక ప్రణాళిక ప్రకారం వెళ్లాలని సూచించారు. ప్రయాణికుల రద్దీకి అనుకూలంగా బస్సులు నడుపుటకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

## నూతన సం.క్యాలెండర్ ఆవిష్కరణ.. రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.. ప్రోగ్రెసివ్ రికగ్నైటెడ్ టీచర్స్ యూనియన్ 2024 క్యాలెండర్ ను బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. నాగేశ్వరరావు , ఎస్ .ఆంజనేయులు మంత్రి పొంగులేటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు జి వెంకటరమణ, మోతిలాల్ ,శోభన్ బాబు, పాపారావు, సంజీవరావు, ప్రసాద్ ,నాగేశ్వరరావు, కృష్ణారావు, రాజశేఖర్, గురువారెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, వాణి తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**-మధిర మండల తాసిల్దార్ మరియు సహాయ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకటేశ్వర్లు**



మధిర :సూర్య (మేజర్ న్యూస్)

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని మధిర మండల తాసిల్దార్ మరియు సహాయ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం తాసిల్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆ దిశగా రాజకీయ పార్టీలు, నాయకులు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 2023 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.దరఖాస్తుతోపాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధృవీకరణ ప్రతినీ గెజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించాలన్నారు. ఫోటోగ్రాఫ్,అసెంబ్లీ నియోజకవర్గ ఎపిక్ కార్డ్ ప్రతి జతచేయాలన్నారు ఎలక్టోరోల్ లో నమోదు కొరకు కళాశాలలు,బార్ అసోసియేషన్, కోర్టులో,ఐఎంఏ, సిఏ, ఇంజనీర్లు, బ్యాంకర్లు తదితర వృత్తిపరమైన సమూహాలు మరియు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతిఒక్కరు ఎలక్టోరోల్ లో నమోదు చేసుకోవాలి ఆయన కోరారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన

**- పువ్వాళ దుర్గాప్రసాద్**



వైరాసూర్యమేజర్ న్యూస్::- రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ వైరా వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్నటువంటి గ్రౌండ్ లో ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించినారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ వైరా కి క్రికెట్ కి మంచి అవినాభావ సంబంధం ఉంది అని గతంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే వైరాలో క్రికెట్ పండగ వచ్చినట్లే క్రికెట్ క్రీడాకారుల అంచనాలకు తగ్గట్టుగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అనవా యితీగా వస్తుంది ఇప్పుడు రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు గరిడేపల్లి కిషోర్, షేక్ అంజద్ పాషా నిర్వహించడం అభినందనీయం.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి, పొదిల హరినాథ్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, దార్నా రాజశేఖర్, సయ్యద్ అన్వర్, సీనియర్ క్రీడాకారుడు రవికుమార్,యన్ యస్ యుఐ.నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొల్లం గోపీచంద్,పణితి సైదులు, బోళ్ళ గంగారావు కర్నాటి హనుమంతరావు, పోలా శీను, పల్లపు కొండలు, నాళ్ళ రమేష్, ఊరుకొండ శీను, చెరుకూరి కిరణ్, సూర్యదేవర శ్రీధర్, దార్నారాజశేఖర్, కొల్లి రమేష్, దుగ్గిరాల జాకోబు, మోదుగు లక్ష్మయ్య, హనుమాన్, ఎస్.కె అనీఫ్, వజ్రం, సన్నీ, నరేష్, నిఖిల్, సాయి,లాలయ్య, బండారు తిరుపతిరావు రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులకు రగ్గుల పంపిణీ



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ నియోజకవర్గ పరిధిలోని వేంసూరులో గల ప్రగతి నగర్ లోని 20 మంది వృద్ధులకి సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి బుధవారం రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుతం చలిగాలులు విపరీతంగా వీస్తున్నాయని ,చలి గాలుల తీవ్రతకు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని, వారి కష్టాలు చూడలేక రగ్గులు పంపిణీ చేశామన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు మహర్దశ



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు నూతన ప్రభుత్వం అడుగులు వేస్తోంది మినీ అంగన్వాడి కేంద్రాల ఉన్నతీకరణ ( అప్ గ్రేడ్ )కు శ్రీకారం చుడుతూ ఉత్తర్వులు జారీ చేసింది దీంతో కామేపల్లి మండలంలోని ఆరుగురు మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లుగా ప్రమోట్ చేస్తూ కామేపల్లి సిడిపిఓ ఎన్ దయామణి ఉత్తర్వులు జారీ చేసినారు. దీంతో ఈ కేంద్రాలు ఈరోజు నుండి మెయిన్ కేంద్రాలుగా మారనున్నాయి. దీనివలన చిన్నారులు గర్భిణీలు బాలింతలకు ప్రయోజనం చేకూరుతుంది మినీ కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లకు వేతనం పెరగడంతో పాటు ఈ కేంద్రాలలో ఆయాలను సైతం నియమిస్తున్నారు అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్ ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మినీ అంగన్వాడి కేంద్రాల్లో ఇబ్బందులు చాలా ఉన్నాయిప్రధానంగా ఆయా పోస్టులు భర్తీ కానుండడంతో వంట చేయడం వాటి నుండి ఉపశమనం కలుగుతుంది నూతన సౌకర్యాల కల్పన పిల్లలకు ఆటపాటలతో విద్యాబోధన మెరుగుపడటంతో పాటు ఆయా పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంటుంది. అంగన్వాడి కేంద్రాల్లో పని మినీ టీచర్లకు 7800 చెల్లిస్తుండగా ప్రస్తుతం వీరికి 13,650 చెల్లించనున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ కల సహకారం కావడంతో అంగన్వాడి టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- పుట్టినరోజున ఎటువంటి హంగు ఆర్భాటాలకు పోకుండా నిరు పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మాన వత్వం చాటుకున్నాడు బీజేవైఎం మండల అధ్యక్షుడు కొండ గోపి. మండలం పరిధిలోని నాగులవంచ గ్రామంలో జాన్ మియా భార్య సైదాబీ అను నిరుపేద కుటుంబానికి సహాయం చేశాడు. జాన్మియాకు ఒక కాలు లేక తీవ్రమైన దీన పరిస్థితిలో ఆ కుటుంబం ఉంది. ఈ విషయం చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కొండా గోపి గ్రహించి, వారి పుట్టినరోజు సందర్భంగా వారికి ఒక నెలకు సరిపడా బియ్యము కూరగాయలు వంటనూనె పండ్లు మరియు ఇతర ధాన్యాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ, వీరి పరిస్థితి తెలిసి చాలా బాధేసింది అని నా వంతు వీరికి ఎలా అయినా సహాయం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన అన్నారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన కొండ గోపిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శివ, రాజేష్, సతీష్, కాశిమ్, గోపి తదితర యువకులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 11 జనవరి 2024

# ప్రాజెక్టు పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## – జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం, (సూర్య బ్యూరో)

ఖమ్మం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, బుగ్గవాగు సాగు నీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ప్రాజెక్ట్ ల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింక్ కాల్వ క్రింద చేపట్టాల్సిన 1717.35 ఎకరాలకు గాను, 1570 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ ప్యాకేజి-53, ప్యాకేజి-54 గాను ఖమ్మం జిల్లా పరిధిలో ఇంకనూ 34.20 ఎకరాల భూసేకరణ పూర్తి చేయవలసి వున్నదన్నారు. ఇట్టి భూసేకరణ పనులు పూర్తి చేసి, పాలేరుకు గోదావరి జలాలను తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. సత్తుపల్లి ట్రంక్ కాల్వకు గాను 325.30 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేశామన్నారు. మున్నేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ నిమిత్తం వ్యవసాయ, వ్యవసాయేతర భూమి ఎంత సేకరించాలో నివేదిక సమర్పించాలన్నారు. వ్యవసాయేతర భూమిని గజాల్లో, వ్యవసాయ భూమిని ఎకరాల్లో చూపాల న్నారు. ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారము గ్రామముల వారీగా సమీక్ష చేశారు. త్వరితగతిన అవార్డ్ పూర్తిచేసి, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్, ఇర్రిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిప్యూటీ సిఇ ధన్ కుమార్ రెడ్డి, ఎస్ఇలు ఆనంద్, శ్రీనివాస రెడ్డి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇర్రిగేషన్ ఇఇలు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

## –అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



ఖమ్మం, (సూర్య బ్యూరో)

మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మిర్చి కొనుగోళ్ల పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మిర్చి ధర తగ్గకుండా చర్యలు తీసుకోవా లన్నారు. రైతులు సరియైన తేమ, నాణ్యమైన మిర్చిని అమ్మకానికి తెచ్చి మంచి ధర పొందాలన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో ఉద్యానవన శాఖ అంచనా ప్రకారం రైతులు 92,274 ఎకరాల్లో మిర్చి సాగుచేసినట్లు, 23,06,860 క్వింటాళ్ల మిర్చి దిగుబడి రానున్నట్లు ఆయన అన్నారు. ఇంతవరకు మార్కెట్ కమిటీల ద్వారా 66,840 క్వింటాళ్ల మిర్చి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. నాణ్యమైన మిర్చి తెచ్చే విధంగా అధికారులు, రైతులకు అవగాహన కల్పించా లన్నారు. ఈ సందర్భంగా పిడి ఎంఐపి రమణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బజారు, అధికారులు తదితరులు ఉన్నారు.

# అందరికీ సమాన, నాణ్యమైన విద్య ధ్యేయంగా టిపిటిఎఫ్ రాష్ట్ర మహా సభలు

## –జిల్లా అధ్యక్షులు ఎ.వి నాగేశ్వర రావు





తిరుమలాయపాలెం సూర్య మేజర్ న్యూస్ :

సమానమైన, నాణ్యమైన ప్రభుత్వ విద్య అందరికీ అందు బాటులో ఉండాలని, శాస్త్రీయ లౌకిక విద్యావిధానం అమలు చేయాలనే లక్ష్యాల ధ్యేయంగా ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మం నగరంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టిపిటిఎఫ్ )రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తు న్నదని జిల్లా అధ్యక్షులు ఎ.వి నాగేశ్వర రావు అన్నారు. బుధవారం పిండిప్రోలు కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఎ.వి నాగేశ్వరరావు పాల్గొని, మాట్లుడుతూ టిపిటిఎఫ్ మహాసభలు సామాజిక దృక్పథం తో ఉపాధ్యాయు లను చైతన్య పరిచే విధంగా ఉంటాయని , ఉపాధ్యాయుని ప్రభావం సమాజం పై, సమాజం ప్రభావం పాఠశాలపై ఉంటుందని, పాఠశాలను సమాజంతో అనుసంధానం చేస్తూ సమాజం లో వస్తున్న మార్పులు విద్యావ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతున్నది అనే అంశంగా వక్తల ప్రసంగాలు ఉండబోతున్నాయని అన్నారు. రాజకీయ సామాజిక అంశాలు విద్యార్థుల సిలబస్ పై చూపుతున్న ప్రభావాన్ని కూడా మహా సభలో ప్రస్తావించనున్నారని అన్నారు. ఈ మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.- డైరీ,కేలండర్ ఆవిష్కరణ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ, కేలండర్ ను మండల నోడల్ ఆఫీసర్ మంత్రిప్రగడ శ్రీనివాసరావు మరియు పిండిప్రోలు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు %+%. లక్ష్మీ సుజాత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు మరింత మెరుగైన బోధనను విద్యార్థులకు అందించాలని, బోధనలో వస్తున్న నూతన విధానాలను ఉపాధ్యాయులు ఎప్పటికపుడు ఆకళింపు చేసుకుంటూ తమ బోధనను మెరుగు పరుచుకోవాలని , వెనుక బడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి విద్య కుంటు పడకుండా చూడాలని, 10వ, తరగతి పరీక్షలలో విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యేట్లు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని అన్నారు.

ప్రభుత్వ విద్యను పటిష్ట పరిచేవిధంగా మహాసభలలో ప్రసంగాలు, తీర్మానాలు ఉండాలని అందుకు అనుగుణంగా మహాసభ రూపకల్పన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి.వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి డి.వీర భద్రం, మండల బాధ్యులు ఎం. ప్రభాకర్ రావు,సత్యనారాయణ రెడ్డి, శ్రీదేవి, కస్తూరి గాంధీ, గుండా శ్రీనివాస్, స్వరూప రాణి, యస్మిన్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకులారా ఆలోచించండి

## – పేకాట,కోడిపందాలు నిర్వహిస్తున్న 30 మందిపై బైండోవర్ కేసులు,సి.ఐ మోహన్ బాబు



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

విజ్ఞానం కలిగిన నేటి యువత అజ్ఞానుల దురలవాట్లకు లోనై వ్యసనాలకు బానిసలు కావద్దని,ఒక్క సారి ఆలోచించుకోండని సత్తుపల్లి సి.ఐ జె మోహన్ బాబు యువతకు సూచించారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మోహన్ బాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో, అపారమైన విజ్ఞానం కలిగిన ప్రజలు, యువత ఉన్నారని కొంతమంది వ్యక్తులు వారి జీవనోపాధి కోసం ప్రభుత్వం నిషేధించిన గంజాయిని విక్రయిస్తున్నారని, క్షణికావేశానికి లోనై మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల ఆ మత్తులో కుటుంబానికి సమాజానికి ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తారని కొంచెం, కొంచెం గా మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం వలన మత్తులో ఆనందం అనిపించొచ్చు కానీ, జీవితంలో శాశ్వతంగా ఆనందానికి దూరమవుతారన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా ప్రజలు ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నారన్నారు. మనకు ఉన్న మేధాశక్తి దేశానికి,రాష్ట్రానికి,సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం నష్టపోయే విధంగా ఉండకూడదన్నారు. మనకు ఉన్న తెలివితేటల్ని వ్యాపార, వ్యవసాయ, ఉద్యోగ, విద్య రంగంలో పెట్టి అభివృద్ధి సాధించి, కన్న తల్లిద ండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. కోడిపందాలు, పేకాట నిర్వహణ స్థావ రాలపై దాడులు చేసి గత వారం రోజుల నుంచి 30 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. పేకాట కోడిపందాలు నిర్వహించే నిర్వాహకులతో పాటు పాల్గొనే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. సంక్రాంతి పండుగకు కోడిపందాలు ,పేకాట నిర్వహణ ఎక్కువగా జరిగే అవకాశం వలన అలాంటి వ్యక్తులపై నిఘా ఉంచుతామన్నారు.

# గుంత పూడ్చించండి మహాప్రభో



వైరాసూర్యమేజర్ న్యూస్::–

తాగునీటి పైపులైన్లు కోసం మండల పరిధి లోని పాలడుగు గ్రామ పంచా యతీలో తీసిన గుంత ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత నెల రోజుల క్రితం వైరా మధిర ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన వీధి రోడ్డుకు మధ్యలో పైపులైన్ల మరమ్మత్తుల కోసం ఓ గుంతను సంబంధిత అధికారులు తీయించారు. పనులు పూర్తి చేసిన పంచాయతీ సిబ్బంది ఆ పైపులైన్ల గుంతను పూడ్చడం లేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజలు ఆయా పనుల నిమిత్తం బయటకు వచ్చేందుకు ప్రధాన వీధి రోడ్డు కావడం తో గుంతను చూసి ఆందోళన చెందుతున్నారు.రాత్రి సమయంలో అటుగా రాకపోకలు సాగించాలంటే కనీసం ఆ గుంత ఉన్న ప్రాంతంలో గత రెండు నెలలుగా వీధిలైట్లు వెలగక అటుగా వెళ్లే వారికి గుంత ప్రమాదకరంగా మారింది.దీనిపై మిషన్ భగీరథ ఏరియా సూపర్వైజర్ రమేష్ ను వివరణ కోరగా అది స్థానిక పంచాయతీకి సంబంధించినదని వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తామన్నారు.

# పెండింగ్ ట్రాఫిక్ చలానాలు తనిఖీ చేస్తున్న

## – ఎస్ఐ కొండలరావు





రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్

జనవరి 10 రఘునాథపాలెం మం డలం వాహనదారులు పెండింగ్ ట్రాఫిక్ చలానాలు చెల్లింపులకు చివరి రోజు కావడంతో ద్విచక్ర వాహనాలు ఆటోలకు ఇతర వాహ నదారులకు తెలంగాణ ప్రభుత్వం రాయితీ ప్రకటించడంతో మంచి స్పందన వచ్చిందని మీసేవ పేటీఎం నెట్ బ్యాంకింగ్ ద్వారా పెండింగ్ చలానాలు చెల్లించాలని ఎస్సై కొండలరావు మండల ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది పిఎస్ ముందు పెండింగ్ చలానాలు సిబ్బందితో ఎస్ఐ కొండలరావు క్లియర్ చేశారు.

# ప్రాజెక్టు పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి





## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో)ఖమ్మం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, బుగ్గవాగు సాగు నీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్ట్ ల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింక్ కాల్వ క్రింద చేపట్టాల్సిన 1717.35 ఎకరాలకు గాను, 1570 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ ప్యాకేజి-53, ప్యాకేజి-54 గాను ఖమ్మం జిల్లా పరిధిలో ఇంకనూ 34.20 ఎకరాల భూసేకరణ పూర్తి చేయవలసి వున్నదన్నారు. ఇట్టి భూసేకరణ పనులు పూర్తి చేసి, పాలేరుకు గోదావరి జలాలను తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. సత్తుపల్లి ట్రంక్ కాల్వకు గాను 325.30 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేశామన్నారు. మున్నేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ నిమిత్తం వ్యవసాయ, వ్యవసాయేతర భూమి ఎంత సేకరించాలో నివేదిక సమర్పించాలన్నారు. వ్యవసాయేతర భూమిని గజాల్లో, వ్యవసాయ భూమిని ఎకరాల్లో చూపాలన్నారు. ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారము గ్రామముల వారీగా సమీక్ష చేశారు. త్వరితగతిన అవార్డ్ పూర్తిచేసి, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్, ఇర్రిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిప్యూటీ సిఇ ధన్ కుమార్ రెడ్డి, ఎస్ఇలు ఆనంద్, శ్రీనివాస రెడ్డి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇర్రిగేషన్ ఇఇలు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు విజియఫ్ చేయూత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలంలోని ఉప్పల చిలక కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం నందు విజిఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైబ్రరీ రాక్స్ ని వితరణగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, జిసిడిఓ భూలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా రంగంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినికి రవాణా ఖర్చులకు నగదు సహాయం అందించాలి. పూర్వ విద్యార్థిని సమీనా లాప్టాప్ ని సీఐ హనూక్ చేతుల మీదుగా అందించారు. ప్రిన్సిపల్ వెంకటరమణ ఈజిఎఫ్ ట్రస్ట్ సభ్యులు శ్రీను, నరసింహులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## "అభయ హస్తం" దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ సత్యప్రసాద్



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా నియోజకవర్గ కేంద్రంలో అభయహస్తం దరఖాస్తుల ఆన్లైన్ డేటా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ మండల స్పెషలాఫీసర్ సత్యనారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అభయహస్తం దరఖాస్తుల ఆన్లైన్ డేటా కార్యక్రమం విజయవంతంగా నడుస్తుందని అన్నారు ఆన్లైన్ చేసే సమయంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు జిల్లా వ్యాప్తంగా అభయ హస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ లను పూర్తి చేసేందుకు అవసరమైనన్ని కంప్యూటర్లు 1400 మంది డేటా ఆపరేటర్లను నియమించటం జరిగిందని అన్నారు ఇప్పటివరకు 3లక్షల పైచిలుకు దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణసత్యనారాయణ. వైరాతాహసీల్దార్ శ్రీనివాసరావు. మండల అధికారులు కరుణాకర్ రెడ్డి.తహసీల్దార్ కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం కార్యాలయంపై దాడి చేయలేదు : ఎఫ్ఆర్వో సిద్దార్ధరెడ్డి

### ప్లాంటేషన్ ధ్వంసం చేసిన వారికి నోటీసులు ఇస్తాం ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి( కారేపల్లి డిసెంబర్ 10) మండలం మాణిక్యారం,ఎర్రబోడు ఊటవాగు ప్రాంతంలో ఫారెస్టు ప్లాంటేషన్‌ను ధ్వంసం చేసిన వారిని అరెస్టు కు వెంబడిరచే క్రమంలో సీపీఎం కార్యాలయం ప్రాంతంకు వెళ్లామని సీపీఎం కార్యాలయంపై దాడికి పాల్పడలేదని కారేపల్లి రేంజ్ అధికారి సిద్దార్ధరెడ్డి అన్నారు. బుధవారం కారేపల్లి ఫారెస్టు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5వ తేది రాత్రి 9 హెక్టార్ల ప్లాంటేషన్‌లో 2 నుండి 3 మీటర్ల పొడువున్న 8009 మొక్కలను ధ్వంసం చేశారని, అట్టి వారిలో భూక్యా రమేష్, జాటోత్ హరికిషన్, చల్లా మల్లమ్మ, చల్లా వెంకన్న, రాయల కళమ్మ, అజ్మీర శ్రీనులతో పాటు మరో 15 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోద్కెన వ్యక్తులు సరేండర్ కాకుండా తప్పించక తిరుగుతున్నారన్నారు. వారిని అరెస్టు చేసి తీరుతామని ఎఫ్ఆర్వో తెలిపారు. కేసులు నమోద్కెన వారిని ఆఫీసులో దాచటం నేరమని దానిపై పోలీసులకు పిర్యాదు చేస్తామన్నారు. ప్లాంటేషన్‌కు పోడుదారులు స్వచ్ఛంధంగా పోడు ఇచ్చారని, ప్రత్యామ్నాయ పోడు ఇస్తామని ఫారెస్టు అధికారులు హామీ ఇవ్వలేదన్నారు. 2017 నుండి సాగు చేయని పోడులో 2020లో ప్లాంటేషన్ వేశామని తెలిపారు. గత ప్రభుత్వం పోడుకు హక్కులు కల్పిస్తాని తెల్పటంతో పోడుదారులకు ఆశ కల్గి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో టాస్కిఫోర్స్ ఎఫ్ఆర్వో కవితమాధురి, టాస్కిఫోర్స్ డీఆర్వో రవికుమార్, అయేషా, ఎఫ్ఎస్వోలు డి.చక్రవర్తి, కిశోర్ కుమార్‌లు ఉన్నారు.



## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్ల పంపిణి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - వివేకానంద జయంతిని పురస్కరించుకొని కొదుమూరి శ్రీనివాస్ సహకారంతో వాసవి క్లబ్ కొత్తగూడెం, వాసవి వనిత విజయం కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు, భోజనం వితరణ చేయడం జరిగినది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కొదుమూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఏబీవీపీ, పేర్ల శేషుబాబు, వాసవి క్లబ్ అధ్యక్షులు గుబ్బా శ్యాంగోపాల్, వాసవి వనిత విజయం అధ్యక్షురాలు గుబ్బ భార్గవి పాల్గొనడం జరిగింది.

## నూతన ఎస్పిని సన్మానించి వ్యాపారస్థులు

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.రోహిత్‌రాజు బుధవారం చిరు వ్యాపారులు వ్యాపార సంఘాల వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పికి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సభ్యుల మొరిశెట్టి భవాని ప్రసాద్, తాటిపల్లి శంకర్ బాబు, పల్లపోతు శ్రీనివాసు, గునిపాటి ఆనంద్, ఆబిద్, అనూప్ ఖండేల్వాల్, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులున్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలంలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటన జారీ చేశారు. పెరుపల్లి మండల కేంద్రంలోని 132 కెవి పెనుపల్లి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా పెనుబల్లి విద్యుత్ ఉపకేంద్ర పరిధిలోని పెనుబల్లి, వియ్యం బంజర, బయన్నగూడెం, సీతారాంపురం, ఎడ్ల బంజర, రంగారావు బంజర, నాయకులగూడెం, టేకులపల్లి గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఏఈ రవితేజ తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఆరు గ్యారంటీలకు పెద్దపీట

## రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**ఖమ్మం, (సూర్య బ్యూరో)** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం మల్లెమడుగు, ఏదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లు అమలుచేసామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. హామీల అమలుకు కార్యాచరణకు అధికార యంత్రాంగం ప్రజల గుమ్మం వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ప్రజల కోరికలను పేదవారిలో అతి పేదవారి నుంచి మొదలుకుని అర్హులైన వారందరికీ అందిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చూపి, ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే ప్రభుత్వం కాదు ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఎదురైన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో









ఉందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 56 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టామన్నారు. పేద ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్,



ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, వైద్యాధికారులు డా. సైదులు, డా. శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ కి ముగ్గుల పోటీలు

**నిర్వహించినవాసవి క్లబ్ గ్రేటర్,వనిత,కన్యకా పరమేశ్వరి కమిటీ సభ్యులు**

**ముఖ్య అతిథిగా వచ్చి బహుమతులు అందించిన**

**రాష్ట్రమంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ఆదిత్య రైస్ మిల్లులో వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి,అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు వనిత భక్త రామదాసు నేలకొండపల్లి,అధ్యక్షులు వల్లభు పరిమళ, శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం అధ్యక్షులు అత్తులూరి నాగలక్ష్మి సంయుక్త ఆధ్వర్యంలో సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ప్రోపరేటర్ మాటూరు సుబ్రహ్మణ్యం సంక్రాంతి ముగ్గుల పోటీల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాల ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదగా ప్రథమ బహుమతి పొందిన కొమ్మినేని శ్రీదేవికి కి అందజేయడం జరిగింది. ద్వితీయ తృతీయ బహుమతులు రీజియన్ ఇన్చార్జి ఐఈ సి ఆఫీసర్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ (ఎం) యర్రం సుజాత,ఎంపీటీసీ దోసపాటి కల్పన,సంతూర్ కంపెనీ ఏ ఎస్ ఎం సంపత్ కుమార్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. పది కన్సోలేషన్స్ బహుమతులు పాటి సిపేషన్ చేసిన ప్రతి ఒక్కరికి క్లబ్ అధ్యక్షులు,ఆఫీసర్స్, సంతూర్ ఏజెన్సీ వారు అందజేశారు. 80 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రీజన్ చైర్ పర్సన్ గేల్లా కృష్ణారావు , రీజన్ సెక్రెటరీ కొత్త కరుణ, జోన్ చైర్మన్ కొత్త రాణి, డిస్టిక్ ఆఫీసర్స్ దోసపాటి చంద్రశేఖర్,షరాబు పవన్, దోసపాటి ఉషారాణి, సుధాకర్ ఫ్యాన్సీ,సుధాకర్ పసుమర్తి శ్రీనివాస్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ ఉపాధ్యక్షులు(యం)రేగూరి హనుమంతరావు అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

## శెట్టిని పరామర్శించిన మంత్రి తుమ్మల



ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అన్న సుధాకర్ అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ దృష్ట్యా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తన అనుచరులతో కలిసి బుధవారం సాయంత్రం రంగారావు నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు, మృతికి దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు మహ్మద్ జావీద్,పార్టీ ప్రముఖులు సాధు రమేష్ రెడ్డి,పొదిల రవికుమార్,సింగు నర్సింహారావు,దొబ్బల సౌజన్య, కొత్త సీతారాములు, తాళ్లూరి హన్మంతరావు,గట్టు మోహన్ రావు, కూరాకుల గోపీ, వాలబోయిన వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్, నల్లమల వేణు,హనుమారెడ్డి,గుండపనేని నర్సింహారావు తదితరులు ఉన్నారు.

## కుర్నవల్లిలో మళ్లీ దొంగలు పడ్డారు!

### దేవాలయంలో చోరీ



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:– గత మూడు నెలల నుంచి వరుస దొంగతనాలతో వార్తల్లో నిలిచిన కుర్నవల్లి గ్రామంలో మళ్ళీ దొంగలు పడ్డారు. గ్రామంలో కొలువై ఉన్న హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు అన్నెం కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలో చొరబడి హుండీ దొంగిలించి సమీపంలోని పొలాల్లో తీసుకెళ్లి పగలగొట్టి స్వామి వారి కానుకలను దొంగిలించారని ఆయన స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్సై సురేష్,క్లూస్ టీం తో కలిసి విచారణ చేపట్టారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్యాద పూర్వకంగా కలిసిన వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

వైరాసూర్యమేజర్ న్యూస్:వైరా నియోజకవర్గ అభివృద్ధి కి నిధులు కేటాయించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు. ఎమ్మెల్యేలు జారే ఆది నారాయణ,పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి,మాజి శాసనసభ్యులు పొదేం వీరయ్య లు ఉన్నారు.

